TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01 సంచిక: 71 03 శనివారం అక్టోబర్ 2026 వెల: 02

బీజేపీలో చేరిన సీరియల్ నటులు.. ఆహ్వానించిన రాంచందర్ రావు

కోవడం లేదని రాంచందర్ రావు విమర్శ

- రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్య

తెలంగాణలో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు కాషాయ కండువా కప్పుకున్నారు.



ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపునకు మోదీ దగ్గర చాలా

మంచి ఆలోచనలు ఉన్నాయి..

- యుద్ధం ముగించాలని మోదీ సూచిస్తున్నారన్న పుతిన్
- ప్రతి భేటీలో అంశాన్ని ప్రస్తావిస్తున్నారని వెల్లడి
- ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మోదీ వైఖరి తటస్థమన్న పుతిన్
- చర్చలు, దౌత్యానికే మోదీ ప్రాధాన్యమిస్తున్నారని వ్యాఖ్య



“ ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. మోదీకి పరస్పర అంగీకారంతో సమస్య పరిష్కరించేలా చాలా మంచి ఆలోచనలు ఉన్నాయని చెప్పారు. భారత్, రష్యా మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ.. ఉక్రెయిన్ వివాదానికి ముగింపు పలకాలని మోదీ ప్రతిసారి తనతో ప్రస్తావిస్తారని పుతిన్ తెలిపారు.మాస్కోలో గురువారం జరిగిన వాల్దాయ్ డిస్కషన్ క్లబ్ సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదాన్ని ముగించే అంశాన్ని మోదీ ప్రతి సమావేశంలోనూ లేవనెత్తుతారని చెప్పారు. శాంతియుత పరిష్కారం కోసం మోదీకి ఆసక్తి ఉందని, సమస్యకు ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనేందుకు ఆయన మంచి సూచనలు ఇస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. ...మిగతా 2 లో... ”

గాంధీ బాటలో వికసిత భారత్.. బాపూజీ ఆశయాలపై

మోదీ కీలక సందేశం

- గాంధీజీకి ప్రధాని మోదీ నివాళులు
- బాపూజీ ఆశయాలు మెరుగైన సమాజ నిర్మాణానికి దిక్సూచి అని వ్యాఖ్య
- గాంధీ సిద్ధాంతాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్న మోదీ
- గాంధీ జయంతి రోజున ఖాదీ ఉత్పత్తులు కొనాలని పిలుపు
- లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులర్పించిన మోదీ

జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీ భావనలతో కూడిన బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ మెరుగైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్ముడికి నివాళులర్పించిన మోదీ.. ఆయన సందేశాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా ‘ఎక్స్’ వేదికగా స్పందించిన ప్రధాని.. బాపూజీ శాశ్వత సందేశం మెరుగైన సమాజం, వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. ...మిగతా 2 లో...





రేవంత్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరపాలి: ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

- రేవంత్, కేటీఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు రఘునందన్ డిమాండ్
- సోమవారం లోగా లేఖ రాయాలని, లేదంటే తానే రాస్తానని వెల్లడి
- తన ఆస్తిపైనా విచారణకు సిద్ధమని ప్రకటించిన బీజేపీ ఎంపీ

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల విచారణ సవాళ్లు మరింత ముదురుతున్నాయి.

...మిగతా 2 లో...

గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై

బండి సంజయ్ ఫైర్

- గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా అని కాంగ్రెస్‌ను నిలదీత
- గాంధీ ఆశయాలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని, నిజమైన వారసులు బీజేపీయేనని వ్యాఖ్య
- ఓటమి తర్వాత ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌పై ఘాటు విమర్శలు
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో హిందూ ఓట్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనం తరం ఆయన మీడియాతో మాట్లా డారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పు కునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని “ధని కుల దేవుడు”గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిత్యం ‘రామ’ నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. ...మిగతా 2 లో...



పాఠశాలల్లో అల్పాహార పథకం.. సీఎం రేవంత్ రెడ్డి

కీలక ఆదేశాలు...

- డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం ప్రారంభం
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి.జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరపున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరపున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు:

మంత్రి కోమటిరెడ్డి హామీ

- ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు ప్రయత్నాలు
- కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు ఆనందపడుతున్నాయని విమర్శ
- నల్గొండకు 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ



తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు ్టలు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ండ లోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి షంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్‌బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తు న్నామని మంత్రి తెలిపారు.

వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని

స్పష్టీకరణ...



గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి: భట్టి విక్రమార్క

- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోంద’ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

బీజేపీలో చేరిన సీరియల్ నటులు.. ఆహ్వానించిన రాంచందర్ రావు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు అక్రమ సంపాదన ఆరోపణలు చేసుకోవడంలోనే మునిగిపోయాయని, సామాన్యుడు ఏం సంపాదించాడని ఎప్పుడైనా పట్టించుకున్నాయా అని ప్రశ్నించారు. వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతిని బయటపెడతామని చెప్పిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడిచినా ఒక్కరినీ జైలుకు పంపలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు.అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని రాంచందర్ రావు ఆరోపించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులను అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వినోద రంగంలోని ప్రముఖులను చేర్చుకోవడం ద్వారా పార్టీ బలోపేతానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చేరికలు జరిగాయి.

మొదటిపేజీ తరువాయి

మంచి ఆలోచనలు ఉన్నాయి..

మొదటిపేజీ తరువాయి

ఉక్రెయిన్ విషయంలో మోదీ తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నారని పుతిన్ అన్నారు. అదే సమయంలో యుద్ధానికి ముగింపు రావాలన్న ఆసక్తిని స్పష్టంగా వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో మోదీ చేస్తున్న ప్రయత్నాలకు రష్యా కృతజ్ఞతలు చెబుతోందని పేర్కొన్నారు.ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, పుతిన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించారు. ఘర్షణలకు పరిష్కారం చూపేందుకు చర్చలు, దౌత్య మార్గమే ముందుకు వెళ్లే దారి అని మోదీ మరోసారి స్పష్టం చేశారు. శాంతి ప్రయత్నాలకు భారత్ సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.రష్యా–ఉక్రెయిన్ యుద్ధం 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. అప్పటి నుంచి మోదీ పలుమార్లు యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలు, దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంథనిలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణి

వార్త దీపిక న్యూస్ :

మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎడవెల్లి వెంకట స్వామిల ఆదేశాల మేరకు శుక్రవారం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఈగ ప్రశాంత్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ప్రతి నిమిషం అందుబాటులో ఉంటాఆని హామీ ఇచ్చారు మహాత్మా గాంధీ ఆశయాలను, విద్యా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేసారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,మండల కన్వీనర్ పెరల మహేశ్వర్ రావు, ఎస్సి డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,ఎన్ ఎస్ యు ఐ డివిజన్ అధ్యక్షులు కేక్కర్ల సందీప్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి అర్ల విఖిల్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జంజర్ల శైలెందర్, పర్శవేన మోహన్,మబ్బు తిరుపతి,నక్క శంకర్,రామగిరి,ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి శ్రవణ్ రాజ్, అంతర్గం ఎన్ ఎస్ యు ఐ మండల్ నాయకులు ప్రవీణ్,దాసరి విగ్నేష్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మంథని బస్సు డిపోలో ఐక్య కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

-కార్మికులను ఓట్లు అభ్యర్థించిన జోనల్ నాయకులు

మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, అక్టోబర్ 02

తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ ల ఐక్య కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 9న జరుగబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కోసం జోనల్ రిజినల్ నాయకుల ఆధ్వర్యంలో మంథని బస్సు డిపోలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కే శంకర్ రెడ్డి, జోనల్ నాయకులు మన్మోహన్, రిజినల్ నాయకులు ఏ వి ఆర్ రెడ్డి, కొమ్మ కొమురయ్య యాదవ్, కాళీదాస్ , సాదుల కిషోర్, మంథని డిపో నాయకులు కర్క కొండల్ రెడ్డి , గంధం రమేష్, శేఖర్, వెంగళ దాసు ఐలయ్య, మునీర్, తిరుపతిలు పాల్గొన్నారు.



బూడిద గణేష్ ను పరమర్శించిన ప్రజాసంఘాల నాయకులు

-త్వరగా కోలుకొని కార్మికులకు అండగా నిలవాలన్నా నాయకులు

వార్త బిపీక న్యూస్ :

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఇటీవల గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకొని తిరిగి మంథని పట్టణంలోని ఇంటికి చేరుకున్న సందర్భంగా శుక్రవారం ఆయన నివాసానికి ప్రజా సంఘాల నాయకులు వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు సేవలు మంథని నియోజకవర్గంలోని కార్మికులకు ప్రజలకు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సురేష్,కెవిపిఎస్ జిల్లా నాయకులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లా నాయకుడు బావు రవి, సన్నిహితులు పాల్గొన్నారు.



వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరం

-మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎంవి నాయక్

వార్త బిపీక న్యూస్ :

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్ ఆధ్వర్యంలో ఖాన్సాయిపేట, భట్ పల్లి గ్రామాల్లో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎఫ్ఆర్ఓ నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్ పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్ తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్ ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.





రాజకీయాల్లో 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు -అభినందనలు తెలిపిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ

వార్త బిపీక న్యూస్ :

మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించి 29 ఏండ్లకే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయినప్పటి నుండి నేటికీ 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మంథని మాజీ ఉపసర్పంచ్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ, విజేత దంపతులు అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. 1999లో అజాత శత్రువు, మాజీ స్పీకర్ స్వర్గీయ డి. శ్రీపాద రావు మరణాంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన శ్రీధర్ బాబు 29 ఏండ్లకే 1999 సెప్టెంబర్ 18వ తేదీన జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు చేపట్టారని, ఈ మేరకు తన రాజకీయ జీవితంలోకి అడుగిడి, మొదటిసారి పొందిన చారిత్రక విజయానికి అక్టోబర్ 6వ తేదీకి విజయవంతంగా 27 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా వారికి అభినందనలు తెలిపి, శాలువా తో సత్కరించమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకోవడం జరిగిందని వారు తెలిపారు.



గాంధీ బాటలో వికసిత భారత్.. బాపూజీ ఆశయాలపై

మోదీ కీలక సందేశం

మొదటిపేజీ తరువాయి

గాంధీజీ జీవితం సత్యం, అహింస, కరుణ, సేవలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి కాలంలోనూ మానవాళికి ఆయన జీవితం మార్గం చూపుతుందని అన్నారు.వీడియో సందేశంలోనూ గాంధీజీ గొప్పతనాన్ని మోదీ వివరించారు. అక్టోబరు 2 ప్రాధాన్యం దేశంలోని ప్రతి చిన్నారికీ తెలుసని అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో గాంధీజీ ఇప్పటికీ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రభావం మానవాళిపై ఉన్నంతకాలం ఆ ఆశయాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు.గాంధీజీ స్వదేశీ భావనకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని, ఖాదీ దానికి ప్రధాన చిహ్నమని ప్రధాని గుర్తుచేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వదేశీ వస్తువులను గర్వంగా వినియోగించాలని పిలుపునిచ్చారు.లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులు..దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన్ను కూడా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. ఆయన నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజయ్‌ఘాట్ వద్ద శాస్త్రి సమాధికి నివాళులర్పించారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల్లో కొత్త స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు.బయటకు ఎంతో నిరాడంబరంగా కనిపించినా.. సంకల్పంలో మాత్రం లాల్ బహదూర్ శాస్త్రి రాతిలా దృఢంగా ఉండేవారని మోదీ గుర్తుచేశారు. రైతులు, సైనికుల సహకారంతో దేశం విజయాలు సాధించేందుకు శాస్త్రి చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు.

గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై

బండి సంజయ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని, దీనిని నడిపిస్తున్నది "డూప్లికేట్ గాంధీ కుటుంబం" అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు.మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు.త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "డబుల్ ఇంజిన్" సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

రేవంత్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరపాలి: ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని నేతలు దొంగలేనని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయగా, దానికి ప్రతిగా తమ ఇద్దరి కుటుంబాల ఆస్తులపైనా న్యాయ విచారణ జరిపించాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ కూడా ఈ అంశాన్ని తెరపైకి తేవడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు: మంత్రి కోమటిరెడ్డి హామీ

మొదటిపేజీ తరువాయి

సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమ న్నారు.నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

సేవా సంకల్ప్ అభియాన్' సేవా కార్యక్రమలు

కొండాపూర్, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన మండల యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హాజరై మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్, అంగన్‌వాడీ సిబ్బంది సన్మానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గొల్లపల్లి అంగన్‌వాడీ సిబ్బందిని సత్కరించి, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండె, జిల్లా ఉపాధ్యక్షులు యెల్లయ్య, సీనియర్ నాయకులు హన్మంత్‌రెడ్డి, నరేన్ దేశ్‌పాండే, శివ, కృష్ణగౌడ్, భూపాల్‌గౌడ్, జోగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, శ్రీను, మల్లేశం, సూర్య, మల్లారెడ్డితో పాటు కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటుకు నమోదు చేసుకోవాలి

సర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కర్ణం పురుషోత్తమరావు

తాండూర్, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

హైదరాబాద్,మహబూబ్ నగర్,రంగారెడ్డి పట్టభద్రుల ఎన్నికల్ని తాండూర్ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ప్రతి ఒక్కరు విధిగా ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తయిన ప్రతి అర్హత కలిగిన పట్టభద్రుడు ఫార్మ్ నెంబర్ 18 లో ద్వారా ఆన్లైన్ లో లేదా సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో ఓటు నమోదు చేసుకోవాలని ఓటు నమోదుకు డిగ్రీ సర్టిఫికెట్ సమానమైన విద్యారత గల సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడి ఫోటో, గెజిటెడ్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం విధిగా జతచేసి తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో నిరుద్యోగ యువత కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి పలువురు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూడా పట్టభద్రుల నిరుద్యోగ యువత కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

నివాళులర్పించిన టీఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ కలబ్గూర్ దయాకర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జీ ఎం. శ్రీనివాస్ రెడ్డి అతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ గుప్తా, గోపాల్ రెడ్డి, వాజిద్, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, రాహుల్ యాదవ్, అనుప్ రెడ్డి, సాయికాంత్ గౌడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఇంద్రకరణ్ లో గాంధీ జయంతి

సంగారెడ్డి, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :


కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకరి రాజు, ఉప సర్పంచ్ కోన్యాల శ్రావణి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకరి రాజు మాట్లాడుతూ గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, రాజేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శుభావాణి ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతి..!

ఇళ్లు, స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి

జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్





సంగారెడ్డి, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

గాంధీ జయంతి సందర్భంగా జాతీయ జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విధాన సిఫారసులు చేసేందుకు సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, మీడియా సిబ్బంది, వార్తా సంస్థలను దాడులు, బెదిరింపులు, అణచివేత నుంచి రక్షించేందుకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన 1955, 1958 చట్టాల నిబంధనలను పునరుద్ధరించి ఉద్యోగ భద్రత, పని గంటల పరిమితి, వివాదాల పరిష్కారం, ఉద్యోగం నుంచి తొలగించినప్పుడు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగులకు పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు అందించేందుకు కొత్త వేతన బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, సంగారెడ్డి జిల్లాలోనూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు స్థలం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు ఆరోగ్య సేవలను పునరుద్ధరించి, తక్షణమే హెల్త్ కార్డులు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రిడిటేషన్ కార్డులు అందని అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వాలు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకుడు జోగిపేట యాదగిరి, వెంకటరెడ్డి, సంఘం జిల్లా కోశాధికారి అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, శ్రీనాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్, ఉలవల రాజు, అంజయ్య.జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, సుమన్,చిన్న మధ్యతరహా పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు నజీర్, సీనియర్ జర్నలిస్టు మధుసూదనాచారి, రథసారథి సీఈవో సంతోష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు విజయరాజు, పరంజ్యోతి, నాగరాజుగౌడ్,ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్, ఇతర నేతలు పవన్ ,సంతోష్, సత్యం, సాక్ష్యం శ్రీనివాస్, నవీన్, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పత్తి నరసింహ ప్రధాన కార్యదర్శి యాదగిరి, బొల్లారం నాయుడు, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలజయంతి వేడుకలు

సంగారెడ్డి, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూసల లింగా గౌడ్ మాట్లాడుతూ గాంధీ ఆలోచన సరళి, జీవిత విధానం, అహింస, శాంతి ప్రపంచానికి వారి చాలా గొప్పదని కొనియాడారు. శాస్త్రి జీవితం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవ చేస్తున్న పి.ప్రభుగౌడ్ రాష్ట్ర బిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మల్లి ఖార్జున్ పాటిల్, బిసి జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ, జిల్లా విశ్రాంత సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, ప్రైవేట్ పాఠశాల కరెసస్పాండంట్స్ నాగిరెడ్డి, కిషన్ విశ్రాంత తహసీల్దార్ కిష్టయ్య, దశరథ్, విశ్రాంత సైనికులు స్థానిక యువత, శ్రీధర్, మహేంద్ర, సజ్జద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూసల లింగా గౌడ్ మాట్లాడుతూ గాంధీ ఆలోచన సరళి, జీవిత విధానం, అహింస, శాంతి ప్రపంచానికి వారి చాలా గొప్పదని కొనియాడారు. శాస్త్రి జీవితం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవ చేస్తున్న పి.ప్రభుగౌడ్ రాష్ట్ర బిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మల్లి ఖార్జున్ పాటిల్, బిసి జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ, జిల్లా విశ్రాంత సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, ప్రైవేట్ పాఠశాల కరెసస్పాండంట్స్ నాగిరెడ్డి, కిషన్ విశ్రాంత తహసీల్దార్ కిష్టయ్య, దశరథ్, విశ్రాంత సైనికులు స్థానిక యువత, శ్రీధర్, మహేంద్ర, సజ్జద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి తెలంగాణ సర్వనాశనం

ఫ్రస్టేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి మాటలు

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ పాలన చేస్తున్నారని, విమర్శించారు. ఎమ్మెల్యే చిరా ప్రభాకర్ అన్నారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై పలు ఆరోపణలు చేశారు."రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి తెలంగాణ నాశనం అయ్యిందని, ప్రజలను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటే. వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని బండకేసి కొట్టడం ఖాయమన్నారు. సిరిసిల్ల గడ్డపై రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడడం సరికాదని, కాంగ్రెస్ పాలన చీకటిలోకి నెట్టి సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చింది మీ కాంగ్రెస్ పార్టీ కాదా?" అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో సిరిసిల్ల సిరులతో విరజిల్లిందని, బతుకమ్మ చీరలు, బడి పిల్లల యూనిఫామ్స్ ఇలా ప్రభుత్వానికి సంబంధించిన ఏ కాంట్రాక్టు ఉన్నా సిరిసిల్ల మగ్గానికే పని దొరికేదని చింతా ప్రభాకర్ అన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని తిట్టి కాలం గడుపుడు ఇంకెంతకాలం రేవంత్ అని సూచించారు.



రక్త ధానం చేయండి... ప్రాణం కాపాడండి..!

తాండూర్, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

ఆర్యవైశ్య యువజన సంఘం నిర్వహించిన రక్తదాన శిబిరంలో గొల్ల కురుమ యాదవ సంఘం సభ్యులు, కౌన్సిలర్ పి.మైపాల్ యాదవ్, కౌన్సిలర్ విశ్వేశ్వర్, 25 వార్డ్ కౌన్సిలర్ జాకీర్, యాకూబ్ పాండు, పవన్, మల్లన్న, సాయి, ప్రదీప్, విక్రం, సుధాకర్ మైపాల్ యాదవ్ కౌన్సిలర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎవరి ప్రాణాలనైనా కాపాడవచ్చు, కాబట్టి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు విశిష్టతప్రాణాలను, ప్రమాదాలపాలైన వారికి, శస్త్రచికిత్సలు జరిగే వారికి తలసేమియా రోగులకు మీరిచ్చే రక్తం పునర్జన్మను ఇస్తుందని, రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్త కణాలు తయారవుతాయని, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. 18 నుండి 65 సంవత్సరాల వయస్సు గల, 45 కిలోల కన్నా ఎక్కువ బరువున్న ఆరోగ్యవంతమైన ఎవరైనా రక్తదానం చేయవచ్చు. ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కౌన్సిలర్ అన్నారు.



సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరు, అక్టోబర్ 2, వార్త బిపీక న్యూస్ :

మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సత్యనారాయణ అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని కేక్ కట్ చేసి, సత్యనారాయణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఎండిఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో మాజీ సర్పంచ్ దేవేందర్ రాజుతో కలిసి గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సత్తన్న అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




TGTEL/26/A5513 వార్త దీపిక

సంగారెడ్డి కంది మండల్ జూల్కల్ గ్రామంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

వార్తా దీపిక సెప్టెంబర్ 2 సంగారెడ్డి న్యూస్

కంది మండల్ జుల్కల్ గ్రామంలో తెలంగాణ జుల్కల్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జుబేర్ ఆధ్వర్యంలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జుబేర్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తాళ్లపల్లిలో కఠిన నిబంధనలు.. ఉల్లంఘిస్తే రూ.లక్ష జరిమానా

సంగారెడ్డి:

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని తాళ్లపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో పర్యావరణ పరిరక్షణ, పశువుల భద్రత, పరిశుభ్రత, సామాజిక క్రమశిక్షణకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలను అరికట్టేందుకు రెండు తీర్మానాలను ఆమోదించారు. గ్రామసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో జరిగిన సమావేశంలో మంజీరా నదిలో చేపలు పట్టే సమయంలో గాళాలు, ఇతర సామగ్రిని అక్కడే వదిలివెళ్లడాన్ని పూర్తిగా నిషేధించారు. అనుమతి లేకుండా చేపలు పట్టడంతో పాటు గాళాలను నదీ పరిసరాల్లో వదిలివెళ్లే వారికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రూ.లక్ష జరిమానా విధించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మహమ్మద్ అహ్మద్ జానీ మాట్లాడుతూ హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి కొందరు మంజీరా నదికి చేపలు పట్టేందుకు వస్తున్నారని తెలిపారు. చేపలు పట్టిన అనంతరం గాళాలను గడ్డి, పొదల్లో వదిలివెళ్లడంతో వాటిని పశువులు మింగి మృత్యువాత పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున గ్రామసభలో కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, ముఖ్యంగా స్మశాన వాటిక, చెరువు పరిసరాల్లో మద్యం, కల్లు సేవిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి రూ.లక్ష జరిమానా విధించడంతో పాటు అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు చేపడతామని జానీ తెలిపారు. అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ ఆశయాలైన పరిశుభ్రత, బాధ్యతాయుతమైన సామాజిక జీవనం, అహింసను స్ఫూర్తిగా తీసుకుని తాళ్లపల్లి గ్రామాన్ని పరిశుభ్రంగా, ప్రశాంతంగా, పశుపక్ష్యాదులకు సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉపసర్పంచ్ కోరారు. గ్రామ ప్రయోజనాలకు విఘాతం కలిగించే



చర్యలను ఇకపై ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

మహాత్మా గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం

ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గల గాంధీ మహాత్మా గారి విగ్రహానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం గారు పార్టీ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో వై.తరుణ్ మాజీ సర్పంచులు శంకర్,స్వామిదాస్ నాయకులు రామచంద్రారెడ్డి శివకుమార్ ఎస్,గోపాల్ ఎం మల్లేశం,చంగల్ జైపాల్, బి,విటల్,పవన్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు



వైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు...

బాపూజీ విగ్రహం ఏర్పాటు కు అనుమతి కొరకు వినతి

వార్త దిపిక న్యూస్

రామగిరి మండల కేంద్రంలోని పన్నూరు సెంటర్‌లో రామగిరి మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ నివాళులు అర్పించారు.పన్నూరు గ్రామం శ్రీ అభయాంజనేయా స్వామి వారి ఆలయ ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటారు. పన్నూరు చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు కు అనుమతి ఇవ్వాలని గ్రామ సర్పంచ్ చిందం మహేష్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సహనం అనే మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందిస్తూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం,




గాంధీజీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



వార్త దిపిక న్యూస్

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీజీ అందించిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ యూసుఫ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఐలందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీకి ఘన నివాళి

తాండూర్, అక్టోబర్ 2, వార్త దిపిక న్యూస్ :

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీచౌక్ లొ మహాత్మా గాంధీ విగ్రహానికి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పొట్లోళ్ల దీప నర్సింలు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పట్లోళ్ల దీపా నర్సింలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస వాది దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం,నేటి యువతకు మార్గదర్శకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్, టిఆర్ఎస్ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని మాత్మ గాంధీకి నివాళులర్పించారు.



కాశీపూర్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సంగారెడ్డి, అక్టోబర్ 2, వార్త దిపిక న్యూస్ :

కంది మండల పరిధిలోని కాశీపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ గౌడ్ ఉప సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవులు శైలజ కుమార్, నాగరాజ్, ఎండి అజ్గర్, గ్రామ కార్యదర్శి ,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా గంధం ఊరేగింపు కార్యక్రమం

సంగారెడ్డి, అక్టోబర్ 2, వార్త దిపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని ఇర్ఫాని దర్గా 24వ ఉర్సు ఉత్సవాలు ఉమర్ బిన్ ఆహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి లోని పాత జైలు వద్ద ఉన్న జమియా మసీదు నుంచి గంధం ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ పురవీధుల మీదుగా ఊరేగింపుగా వెళ్లి పట్టణ శివారులోని ఇర్ఫాని దర్గా వరకు కొనసాగింది. అనంతరం అఖిలభారత కవి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ ఇర్ఫాన్ సేవా పురస్కారాలను జహీరాబాద్ మునిసిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ అహ్మద్ లకు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.





ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ఆసిఫాబాద్,అక్టోబర్ 02, (ప్రజాక్రాంతి)

గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కాంబ్లె అనిల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అందించిన సత్యం, అహింస, స్వచ్ఛత సందేశాలను ప్రతి ఒక్కరూ జీవితంలో పాటించాలని, యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పృథ్వీరాజ్, సిబ్బంది, పార్ట్ టైం ఉద్యోగులు సయ్యద్ సలీం, గోపి, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

